క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: లయన్స్ క్లబ్ సహార ఆధ్వర్యంలో నగరంలోని ఆర్యనగర్ ప్రధాన రహదారిపై బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ గ్రామాల నుంచి నిజామాబాద్‌కు వచ్చే వారి సౌకర్యార్థం చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు క్లబ్ సీనియర్ సభ్యుడు ఉదయసూర్యభగవాన్ తెలిపారు. కార్యక్రమంలో బి నరసింహరావు, చామకూర ధనుంజయరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు మల్యాల సుమన్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకుడు బాజిరెడ్డి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. సుమన్‌కు బాజిరెడ్డి జగన్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రాజారెడ్డి, భూషణ్ రెడ్డి, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



సిరికొండ: మండలంలోని తాటిపల్లిలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఏఎల్ఎం అన్వేష్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ బుధవారం పరామర్శించారు. అన్వేష్ తండ్రి మాజీ సర్పంచ్ మదన్‌లాల్‌ను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, భూషణ్ రెడ్డి, అన్సర్, చిగురు శ్రీనివాస్, శివారెడ్డి, జలంధర్ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

నిజామాబాద్‌సిటీ: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జిల్లా జేఏసీ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ బుధవారం సమ్మె సన్నాహక జిల్లా సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బాలరాజు, జె వెంకటేష్, వనమా ల కృష్ణ, ఎం శ్రీనివాస్, రమేశ్ గౌడ్, విజయలక్ష్మి, ఖాజా మొయినుద్దీన్, నర్సింగ్ రావు, నూర్జహాన్, ఎం సుధాకర్, బి భూమయ్య, వై ఓమ య్య, శంకర్ గౌడ్, వెంకన్న, దాసు,రమేశ్ బాబు, రాజేశ్వర్, శివకుమార్ మల్లేశ్, రవి, శ్రీనివాస్, సాయన్న, గంగాధర్, కార్మిక సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

మట్టి కుండలకు మహా గిరాకీ

- ఆరోగ్యానికి మంచిదంటున్న ప్రజలు
- ఊపందుకున్న విక్రయాలు



ప్రభుత్వ ఆస్పత్రి వద్ద కుండలు, రంజన్‌లు

నిజామాబాద్ రూరల్: ఎండకాలంలో మట్టికుండలో నీళ్లు తాగితే చల్లదనానికి చల్లదనం.. ఆరోగ్యానికి ఆరోగ్యం.. అందుకే ఇప్పటికీ ఎన్ని అధునాతన ఫ్రిజ్ లు వచ్చినా కుండ డిమాండ్ మాత్రం తగ్గలేదు. అందుకే మార్కెట్ లో కుండలు, రంజన్లకు భలే గిరాకీ ఉంటోంది. కాలానుగుణంగా టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో డిమాండ్ కాస్త తగ్గినా.. ఎండకాలం వచ్చే సరికి మాత్రం మళ్లీ ప్రాధాన్యత పెరుగుతున్నది. ఇండ్లతోపాటు చలివేంద్రాల్లో వినియోగం కోసం మట్టి కుండలు కొనుగోలు చేస్తున్నారు. నల్లాలతో ఉన్న మట్టి కుండలు, రంజన్లను ఎక్కువగా కొంటున్నారు. పరిమాణాన్ని బట్టి 150 నుంచి 350 వరకు విక్రయదారులు అమ్ముతున్నారు. వినియోగదారులను ఆకర్షించడానికి అందంగా తీర్చిదిద్దిన మట్టికుండలు, రంజన్లను రాజస్థాన్, ఆదిలాబాద్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద, పులాంగ్ చౌరస్తా, వీక్లీబజార్, వర్ని చౌరస్తా, దుబ్బ, పాత గంజ్ కామన్‌తో పాటు ప్రధాన ప్రాంతాల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి. కుండలోని నీళ్లు తాగితే ఎన్నో లాభాలున్నాయి. కుండనీటిలో సహజమైన మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. మలినాలను పీల్చుకొని నీటిని చల్లగా మార్చే అద్భుతశక్తి మట్టి కుండకు మాత్రమే ఉన్నది. ఎండలో నుంచి వచ్చి కుండలోని నీటితో ముఖం కడుక్కుంటే ఆహ్లాదంతో పాటు వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చు. రోగ నిరోధక శక్తి మెరుగుపడి జీవనక్రియలను పెంచుతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. దగ్గు ఆస్తమా, ఇతర శ్వాస కోశవ్యాధులు ధరి చేరవు.

కొన్నేళ్లుగా ఇదే వృత్తి చేస్తున్నా..



జిల్లాలో స్థానికంగా కుమ్మరులు ఎవరూ రంజన్లు(కుండలను) తయారు చేయడం లేదు. నేను రాయిచూర్, రాజస్థాన్, ఆదిలాబాద్, ఎల్లారెడ్డి నుంచి కుండలను దిగుమతి చేసుకొని జిల్లా కేంద్రంలో కొన్నేళ్లుగా కుండలను విక్రయిస్తున్నాను. మూడు కాలాల్లో గిరాకీ ఉంటున్నా, వేసవిలో మాత్రం అధికంగా ఉంటుంది. రోజుకు 100 కుండలను అమ్ముతాను. ప్రస్తుతం రూ.150 నుంచి రూ.350 వరకు కుండలు అందుబాటులో ఉన్నాయి.

– రాజేశ్వర్, రంజన్ల విక్రయదారుడు

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

ధర్పల్లి: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే అమలు చేయాలని ఏఐఏకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో బుధవారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ. 12 వేలు చెల్లిస్తామని గ్రామసభల్లో అర్హుల జాబితాను ప్రకటించి డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వల్ల ఉపాధి కూలిపోయిన కూలీలకు ప్రభుత్వమే ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిషన్, ప్రధాన కార్యదర్శి రమేశ్, నాయకులు కిశోర్, అబ్బన్న, రాంజీ, ఎర్రన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించనున్నట్లు రూరల్ ఎంపీడీవో రాంనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది కాలంగా రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలు, ఇతర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధిత అధికారులు, జీపీ కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సిరికొండ: మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణపై పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు ఈకో క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వారు వివరించారు. కార్యక్రమంలో ఈకో క్లబ్ సభ్యులు జమున సాయి, వినయ్, గంగరాజు, పీడీ కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం శంకర్

మోపాల్: వేసవిలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సెల్‌ఫోన్ వాడకాన్ని నిరోధించే చర్యలు తీసుకోవాలని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శంకర్ సూచించారు. బుధవారం నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీ ఉన్నత పాఠశాల చివరి పనిదినం రోజు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యాసంవత్సరంలో పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలు, సహ పాఠ్యాంశాలు, విద్యార్థుల చదువు మెరుగుదలకు చేపట్టిన అంశాలను వివరించారు. వచ్చే విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల కోసం ఇప్పటికే వందమందికిపైగా సంప్రదించారన్నారు. వేసవి సెలవుల్లో ప్రతిరోజూ రెండు గంటలు విద్యార్థులు పుస్తకాలు చదవాలని, ఇందుకు ప్రత్యేకంగా తయారు చేసిన హోంవర్క్ షెడ్యూల్‌ను వారికి అందించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగరాణి నగదు అవార్డులు అందజేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిని మించిన దైవం లేదు



నిజామాబాద్ రూరల్: తల్లిని మించిన దైవం లేదు.. గాయత్రీ మంత్రాన్ని మించిన మరో మంత్రం లేదని వేద పండితుడు ఆంజనేయ శర్మ అన్నారు. బుధవారం నగరంలోని సుభాష్ నగర్ ఉన్న శ్రీరామాలయంలో ఇందూరు బ్రాహ్మణ బంధువుల ఆధ్వర్యంలో ఉచిత సామూహిక ఉపనయనాల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. 17 మంది వటువులకు గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. ఇరవై ఏడు అక్షరాలు కలిగిన గాయత్రీ మంత్రం పరమ పవిత్రమైనదని అన్నారు. వేదమే హైందవ సంస్కృతికి మూలధారణమని వివరించారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా బ్రాహ్మణులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మంథని జయంత్ కుమార్, రొట్టె సురేశ్, చంద్రశేఖర, లక్ష్మీ నారాయణ, సౌమ్య భరద్వాజ్, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని పలు కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేసుకుంటున్నారని అన్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవిక, మనోజ్, నిఖిల్, రాజు, వంశీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అశోక్ లేలాండ్ ట్రక్ షోరూమ్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న విప్లవ్ షా

నిజామాబాద్ రూరల్: మండలంలోని బోర్గాం(పి) శివారులో అశోక్ లేలాండ్ ట్రక్ షోరూమ్‌ను ఆలిండియా బిజినెస్ హెడ్ విప్లవ్ షా బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అశోక్ విలాన్, దోస్త్ వాహనాలు కొనుగోలు చేసిన 21 మంది కస్టమర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కంపెనీ ఎండీ యాదగిరి, సుమిత కపూర్, శశావలి, భాస్కర్ రాజు పురోహిత్, కార్తిక్ బిళ్ల కంటి, కృష్ణ తేజ, మహ్మద్ రహీద్, ఆదం మధు, గోవింద్‌రెడ్డి, అనిల్, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న హెచ్ఎం

జక్రాన్‌పల్లి: యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిభ పోటీల్లో జక్రాన్‌పల్లి మండలంలోని బాలానగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వరుణ్, సామ్రాట్‌లు సత్తా చాటారు. దేశ వ్యాప్తంగా 75 మందిలో వరుణ్, సామ్రాట్‌లు స్థానం సాధించారు. జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుసమంజసా ప్రశంసా పత్రాలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రేవతి, శ్రీనివాస్, విఠల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని న్యాల్‌కల్‌లో ఉన్న నలంద హైస్కూల్‌లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని పాఠశాల అధ్యక్షుడు అట్లూరి మురళీకృష్ణ అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నంగునూరు ప్రకాశం, ఇంగు శ్రీనివాస్, పద్మావతి, తనూజ, మురళి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,400	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	89,910		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	50
చిక్కుడుకాయ	100	150	గోబిగడ్డ	10	20
కాకరకాయ	50	90	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	75
కొత్తిమీర	30	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80	మామిడికాయ	20	40

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 ఓదెల-2(తెలుగు)-10.40, 1.30, 4.30, 7.20, 10.20
- స్క్రీన్-2 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-11.00, 10.40
- ఒక్కడు(తెలుగు)-1.40, 7.40
- స్క్రీన్-3 అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-11.00, 1.35, 4.30, 7.25, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 ఓదెల-2(తెలుగు)-10.00, 1.05, 4.10, 7.15, 10.20
- స్క్రీన్-3 పాడింగ్టన్ (హిందీ)-11.05
- జాట్(హిందీ)-1.30
- సిన్నర్స్(ఇంగ్లీష్)-4.40, 7.40, 10.40
- స్క్రీన్ -4 డియర్ ఉమ(తెలుగు)-11.00
- ది చూసన్ లాస్ట్ సూపర్(ఇంగ్లీష్)-2.10
- జాక్(తెలుగు)-4.45- పాడింగ్టన్ (ఇంగ్లీష్)-7.40
- మధురం(తెలుగు)-10.05

లలితామహల్ కోర్ట్ (తెలుగు)

దేవి అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (తెలుగు)

నటరాజ్ జాట్(హిందీ), **విజయ్** మ్యాడ్ స్క్వేర్

ఉగ్రవాదులను వేటాడి మట్టుబెట్టాలి

- కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ
- పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం



జిల్లా కోర్టు ఎదుట ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



డిచ్‌పల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: జమ్మూకశ్మీర్‌లో దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం వేటాడి మట్టుబెట్టాలని జిల్లా ప్రజలు, ప్రజా, రాజకీయ, విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. కశ్మీర్‌లోని పహల్గాం బైసరీన్ వ్యాలీలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపీ నిజామాబాద్ అర్బన్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. మతాన్ని లక్ష్యంగా చేసుకుని దుశ్చర్యకు పాల్పడిన ఘటనను యావత్ దేశం మొత్తం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ పటేల్ కులాచారి, నాయకులు గోపిడి స్రవంతిరెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, సతీశ్‌రెడ్డి, పిల్లి శ్రీకాంత్, ఆమంద్ విజయ్‌కృష్ణ, తారక్ వేణు, భూపతి పాల్గొన్నారు.

గుణపాఠం చెప్పాలి

ఖలీల్‌వాడి: ఉగ్రవాదుల దాడులకు సరైన గుణపాఠం చెప్పాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయారెడ్డి అన్నారు. కశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో హిందువులే లక్ష్యంగా నరమేధానికి పాల్పడిన ఉగ్రమూకలకు ఉరి తాడు వేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్‌లో అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్లతరబడి దేశంపై తెగబడుతున్న పాకిస్తాన్ ప్రోత్సాహక ఉగ్రవాదులు మట్టికర్వక తప్పదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్‌రెడ్డి, మాణిక్ రాజు, దిలీప్, ఝాన్సీరాణి, నారాయణ దాసు, శ్రీమాన్, మధుసూదన్ రావు, పరుచూరి శ్రీధర్, ఎర్రం గణపతి, బిట్ల రవి, పడిగెల వెంకటేశ్, సత్యనారాయణ చౌదరి, జునైద్ అలీ, ముబీన్, దయాకర్ గౌడ్, శ్యామ్ బాబు, ఆశా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రమూక దాడి హేయమైన చర్య అని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్‌అర్బన్: కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా ఏబీవీపీ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దామ సునీల్, వంజరి బాలకృష్ణ, దుర్గాదాస్, సాత్విక్, అభినవ్, వంశీ, సిద్ధు, విష్ణు, కిషన్ తదితరులు పాల్గొన్నారు

కొవ్వొత్తులతో అమరులకు నివాళి

సిరికొండ/ ఇందల్వాయి/ డిచ్‌పల్లి/ మోపాల్/ నిజామాబాద్ అర్బన్: జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన అమరులకు బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు. సిరికొండ, ఇందల్వాయి, మోపాల్, డిచ్‌పల్లి మండలాల్లో నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

సిరికొండలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు నక్క రాజేశ్వర్, రాజేశ్వర్ రెడ్డి, రామస్వామి, రుమాండ్ల శ్రీనివాస్, గోవింద్, త్యాగరాజు, లింబాద్రి, రంజిత్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో బీజేపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, చిన్ను, మోహన్‌రెడ్డి, జగత్, శ్రీనివాస్ రెడ్డి, వాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో బీజేపీ, తెయూ ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు. క్యాంపస్‌లో ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదులదిష్టిబొమ్మను దహనం చేశారు.

కశ్మీర్‌లోని పహల్గామ్ అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఉగ్రదాడులను నిరసిస్తూ మోపాల్ మండలకేంద్రంలో చిన్నారులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

జిల్లా కేంద్రంలో జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన అమరులకు టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్‌కుమార్, నేతికుంట శేఖర్, గైని గంగారం, పోల శ్రీనివాస్, పెద్దోళ్ల నాగరాజు, దినేష్‌బాబు, జాకీర్ హుస్సేన్, మారుతి, సృజన్ కుమార్, రాజశేఖర్, ప్రకాశ్, లక్ష్మీనారాయణ, భూమయ్య, గీతారెడ్డి, విజయలక్ష్మి, సునీల్, శ్రీని వాస్, స్వామి వీరేందర్ సింగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మిట్టాపల్లి గ్రామంలో కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరులకు ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



మిట్టాపల్లిలో నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సిరికొండలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ఇందల్వాయిలో..



మోపాల్‌లో చిన్నారులు